ఈనాడు
THE LARGEST CIRCULATED DAILY IN ANDHRA PRADESH

Date: 18/07/2017
Page No: 10

# నైతిక విలువలతో ఉజ్వల భవిత

## స్టీల్‌ప్లాంట్ సీఎండీ మధుసూదన్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: నైతిక విలువలు పాటించడం ద్వారా విద్యార్థులు ఉజ్వల భవితను పొందగలుగుతారని స్టీల్‌ప్లాంట్ సీఎండీ మధుసూదన్ సూచించారు. విశాఖ ఐఐఎంలో మూడో బ్యాచ్ తరగతులను ఆయన సోమవారం ప్రారంభించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రతిబావంతులైన విద్యార్థులకు ప్రతిభా ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. మూడో బ్యాచ్‌లో దేశంలోని 19 రాష్ట్రాలకు చెందిన 61 మంది విద్యార్థులు ఐఐఎం విశాఖలో సీట్లు సాధించారు. వీరిలో అధికులు ఐఐటీ, ఐఐఎం, ఎన్ఐటిలలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన వారే. ఐఐఎం సంచాలకులు డాక్టర్ ఎం.చంద్రశేఖర్, ఆచార్య రాజేంద్ర బండి, జానకి రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



ఐఐఎం విశాఖ తరగతుల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న స్టీల్ సీఎండీ మధుసూదన్ తదితరులు